TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 167 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.11.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## పోలీస్ హెడ్ క్వాటర్స్ లో సంక్రాంతి సంబరాలు

పిల్లలకు పతంగులు, మహిళ సిబ్బందికి ముగ్గుల పోటీల నిర్వహణ.
స్వయంగా పతంగులు ఎగరేసి సంక్రాంతి వేడుకలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ. అఖిల్ మహాజన్
చైనా మాంజా, ఆసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి.
ముగ్గుల పోటీలో మొదటి మూడు విజేతలకు బహుమతులు.
భోగి మంటలు వెలిగించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.
నిత్యం విధులతో ఉండే పోలీసు సిబ్బందికి విశ్రాంతిని కల్పించే విధంగా ఈ ఉత్సవాల నిర్వహణ జరిపారు.



నిప్పును అంటి పెడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మాజన్



పతంగిని ఎగరవేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రానున్న సంక్రాంతి సందర్భంగా ఆదిలాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసు సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు హెడ్ క్వార్టర్స్ లోనే ముందుగా సిబ్బంది సమక్షంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అధికారులు కిందిస్థాయిలోని పై స్థాయి అధికారులు సంతోషంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ సంబరాలను జరుపుకున్నారు. స్వయంగా జిల్లా ఎస్పీ మరియు అధికారులు సిబ్బంది సమక్షంలో పతంగులైన ఎగురవేసి సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించారు. జిల్లా ప్రజలందరికీ చైనా మాంజా వినియోగించకుండా ఉండాలని సూచించారు. నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేసి, బహుమతులను అందజేశారు. సిబ్బంది సమక్షంలో భోగిమంటలు వెలిగించి రానున్న పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కాజల్ సింగ్, బి సురేందర్రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిఐలు ఎస్ఐలు పోలీసు సిబ్బంది మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్ నీ ఆవిష్కరించిన అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజాన్



ఆదిలాబాద్ ఎస్పీ అఖిలేష్ మహాజన్ చేతుల మీదుగా అమృత్ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లా కేంద్రం లోని క్యాంపు ఎస్పీ కార్యాలయంలో అమృత్ తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలోని ప్రజా సమస్యలను వెలికితీస్తూ బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో అమృత్ తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సామాన్యుల గొంతుకగా నిలుస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న పత్రికగా అమృత్ తెలంగాణ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో

అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లంక రాఘవులు అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ సింగిడి అమృత్ నిజాంబాద్ నిర్మల్ బ్యూరో ఇంచార్జ్, కేఎల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక కేలండర్ ని ఆవిష్కరించిన మాజీ మంత్రి పడాల భూమన్న అల్లుడు చిలుకూరి తిరుపతి




ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి పడాల భూమన్న అల్లుడు తిరుపతి, చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలుగుపత్రిక రంగంలో వార్తలు అందించడంలో తనదైన ముద్ర వేసుకుంటున్న పత్రిక అమృత్ తెలంగాణ నిలుస్తుందని ప్రజారాజ్యం పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి అదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థి చిలుకూరి తిరుపతి అన్నారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమయానుకూలంగా వెలుగులోకి తెస్తూ సమాజానికి అవసరమైన నిజమైన సమాచారాన్ని చేరవిస్తుందని అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంలో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్ అమృత్ తెలంగాణ దినపత్రిక ఎడిటర్ సింగిడి అమృత్ నిర్మల్ నిజాంబాద్ బ్యూరో ఇంచార్జ్ కేఎల్ రాములు పాల్గొన్నారు

## ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

గాంధీ చౌక్/ఖమ్మం రూరల్ :అమృత్ తెలంగాణ: పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బారుగూడెంలో రూ.24.27 లక్షలతో, గొల్లగూడెంలో రూ.37.20 లక్షలతో, నాయుడుపేటలో రూ.44.50 లక్షలతో, నడిమితండాలో రూ.77.10 లక్షలతో, జలగం నగర్‌లో రూ.29.30 లక్షలతో, ఆటోనగర్‌లో రూ.17.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే, నాయుడు పేటలో రూ.26.30 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద రూ.7.40 లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, రూ.24.30 లక్షలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకూ మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. రాబోయే మూడు విడతల్లో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటులో ఉన్నా పారదర్శకంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఏదులపురం



మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఏడాదిలో మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హరినాథ్ బాబు, ఆర్అండ్‌డీ ఎస్ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గతంకంటే అక్రిడిటేషన్లు పెరుగుతాయి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో జీవో 252 పై 14 జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని చెప్పారు. అన్నింటిని పరిశీలించి జీవో 252లో మార్పులు చేస్తామని హామీనిచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. గతలో ఉన్న సుమారు 23 వేల అక్రిడిటేషన్ కార్డుల కంటే ఎక్కువే ఉంటుందన్నారు. దేశంలోనే అక్రిడిటేషన్‌కార్డుల జారీలో తెలంగాణ మొదటిస్థానంలో ఉందన్నారు. మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డులు తేడా లేదన్నారు. పాత్రికేయ వ్యవస్థను గాడీలో పెట్టేందుకే ప్రభుత్వపరంగా సర్క్యులేషన్, ఇతర వివరాలను కచ్చితంగా సేకరిస్తామన్నారు. సీఏ సర్టిఫికెట్లను కూడా పరిశీలిస్తామన్నారు. అక్రిడిటేషన్ కమిటీల్లో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామన్నారు. క్రీడా సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పిస్తామన్నారు. పలువురు జర్నలిస్టు సంఘాలు ఇండ్లస్థలాలు, పెన్షన్, బస్‌పాసులు, బీమా తదితర అంశాలను ప్రస్తావించగా, మంత్రి పొంగులేటి అన్నీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ కమిషనర్ సిహెచ్



ప్రియాంక, ముఖ్యమంత్రి సీపీఆర్‌వో గుర్రం మల్సూర్, సమాచార శాఖ జెడీ జగన్, ఏడీ యామిని తోపాటు జర్నలిస్టు సంఘాల నాయకులు అల్లం నారాయణ, బి.బసవ పున్నయ్య, విరాహత్ అలీ, కెఎన్.హరి, మారుతిసాగర్, రాం నారాయణ, తాటికొండ కృష్ణ, శ్రీనివాస్, మస్తాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించండి : మంత్రికి ఫెడరేషన్ విజ్ఞప్తి

జర్నలిస్టు సంఘాల సమావేశంలో పాల్గొన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇండ్లస్థలాల సమస్యను ప్రస్తావించారు.

## రూ.3వేల కోట్ల భూమి హైడ్రా స్వాధీనం

మియాపూర్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ఓ వ్యక్తి కుట్ర చేయగా.. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా స్పందించి రూ.3వేల కోట్ల విలువైన 15 ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసింది. హైడ్రా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్త మహబూబుపేట్ పరిధిలోని సర్వే నెంబర్ 44లోని ప్రభుత్వ భూమిని ఒక వ్యక్తి ప్రయివేట్ సర్వేనెంబర్ 159తో నకిలీ డాక్యుమెంట్ సృష్టించాడు. ఆ పత్రాలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. దాంతో స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై హైడ్రా అధికారులు పలుమార్లు విచారణ చేపట్టగా సదరు భూమి ప్రభుత్వ భూమిగా తేలింది.

ఈ క్రమంలో భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకొని భూమి చుట్టూ ఉన్న గోడను కూల్చివేశారు. అనంతరం ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమిగా



బోర్డు ఏర్పాటు చేశారు. కాగా, 15 ఎకరాల ఈ భూమి విలువ రూ.3వేల కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం హైడ్రా ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ప్రభుత్వం పేరుతో హైడ్రా అధికారులు ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని పలువురు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనతో మియాపూర్, బొల్లారం హైవేపై కొద్దిసేపు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచెయ్యాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ?శనివారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారుముందుగా ప్రసూతి వైద్య సేవలు, టీఫా స్కానింగ్, 108 వాహన సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, ఈ సంవత్సరంలో మత శిశు మరణాలను పూర్తిగా నివారించి,?సంకల్ప ప్రాజెక్ట్ ద్వారా 2027 నాటికి నవజాత శిశువుల మరణాల రేటును సింగిల్ డిజిట్‌కు తగ్గించాలన్నారు. ?సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని. తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడటానికే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచెయ్యాలని ఆదేశించారు. ?రిమ్స్ ఆసుపత్రికి వచ్చే గర్భిణీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మాతా శిశు మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ఆసుపత్రిలో చేరినప్పటి నుండి, డెలివరీ చేసే ముందు, ప్రసవ సమయంల, ప్రసవం జరిగిన తర్వాత కూడా నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కార్డియాలజీ, రేడియాలజీ, గైనకాలజీ విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలన్నారు. గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి టిఫా, ాదీ+ స్కానింగ్ లు అత్యంత కీలకమని, దీనిపై రేడియాలజీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, డీఎంహెచ్ఓ, రేడియాలజీ విభాగాలు పటిష్ట నిఘా ఉంచాలన్నారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,ాబీజ కేసులు, హాజరు, ఇతర సమస్యలను పరిష్కారానికి హెచ్ఓడీలు, డ్యూటీ డాక్టర్లు, పీజీలు, సీనియర్ రెసిడెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా చేసుకోవాలని సూచించారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ, రోగులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి సాధన, వైద్యులు అనంత రావు, దీపక్, రేడియాలజీ విభాగాధిపతి కళ్యాణ్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనదారులకు శనివారం ఆదిలాబాద్ పట్టణంలో వినూత్న రీతిలో అభినందనలు లభించాయి.







ట్రాఫిక్ నిబంధన గురించి తెలియజేస్తున్న అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనదారులకు శనివారం ఆదిలాబాద్ పట్టణంలో వినూత్న రీతిలో అభినందనలు లభించాయి. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక కలెక్టర్ చౌక్ వద్ద రవాణా, ట్రాఫిక్ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులు, సీట్ బెల్ట్ పెట్టుకున్న కార్ల డ్రైవర్లను గుర్తించి, పాఠశాల విద్యార్థుల చేతుల మీదుగా వారికి పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసమే నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించే అలవాటును నిరంతరం కొనసాగించాలని కోరారు. చిన్నారుల చేతుల మీదుగా పూలు అందుకోవడం పట్ల వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో మార్పు కోసం రవాణా, పోలీస్ శాఖలు చేపట్టిన ఈ ప్రయత్నాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఏఎంవీఐలు హరేంద్ర కుమార్, టి. రంజిత్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం

-- సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు తస్మాత్ జాగ్రత్త

-- దొంగలకు అవకాశం ఇవ్వొద్దు

-- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

--- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చాలా మంది ప్రజలు తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ అవకాశాన్ని దొంగలు ఆసరాగా చేసుకునే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రజలకు సూచించారు.ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఊరికి వెళ్లే ముందు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని, రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ పలు సూచనలు

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా లేదా కవరుతో కప్పి ఉంచాలి. మెయిన్ డోర్‌ను లోపల నుంచి లాక్ చేసి, పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.

ఊరు వెళ్లేముందు బంగారు, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను బీరువాలో ఉంచకూడదు. బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి.

విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక సమాచారం ఇతరులతో పంచుకోవద్దు.

బీరువా తాళాలను ఇంట్లో కప్‌బోర్డులు లేదా సులభంగా దొరికే ప్రదేశాల్లో ఉంచకూడదు.

ఊరికి వెళ్లే ముందు ఇంటి పక్కనవారికి మరియు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. అలా చేస్తే గస్తీ సమయంలో ఇంటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

రాత్రి సమయంలో ఇంట్లోని ఏదైనా ఒక గదిలో లైట్ వెలుగుతూనే ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.

అనుమానాస్పద లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరుగుతూ కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.

మొబైల్‌కు నోటిఫికేషన్ వచ్చే విధంగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులూ కవర్ అయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిది.

చుట్టుపక్కల వారిని ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి. ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి.

ఇంట్లో మహిళలు లేదా వృద్ధులు ఉన్నప్పుడు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని వారికి ముందుగా అవగాహన కల్పించాలి.

# తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జ్ కారణంగా పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్

11 వ తారీకు రాత్రి నుండి ట్రాఫిక్ డైవర్షన్ అమలు.
టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ మహాలక్ష్మ వాడ మీదుగా నెహ్రూ చౌక్, మార్కెట్ యార్డ్ చేరుకోవాలి.
భారీ వాహనాలు బస్సులు,లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా, ఆర్టీవో ఆఫీస్, జైలు మీదుగా తాంసీ ప్రధాన రోడ్డుకు చేరుకోవాలి.
ఆరు నెలలపాటు ట్రాఫిక్ డైవర్షన్ కొనసాగుతుంది.
ట్రాఫిక్ సిఐ బి ప్రణయ్ కుమార్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పట్టణంలోని తాంసి బస్టాండ్ వద్ద గల రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణం లోని మహాలక్ష్మ వాడ, నెహ్రూ చౌక్ ప్రజలు అండర్ బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతున్న వేళ ట్రాఫిక్ డైవర్షన్ను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి ప్రణయ్ కుమార్ తెలిపారు. ఈ నెల 11వ తారీకు అర్ధరాత్రి నుండి ట్రాఫిక్ డైవర్షన్ అమలులో ఉంటుందని, ఆరు నెలల పాటు ఈ నిర్మాణం కొనసాగుతుండగా ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. భారీ వాహనాలు అనగా బస్సులు, లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా, ఆర్టీవో కార్యాలయం, జైలు రోడ్డు మీదుగా తాంసి ప్రధాన రహదారికి చేరుకోవాలని అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు కార్లు మహాలక్ష్మ వాడ లో గల అండర్ బ్రిడ్జి నుండి అటువైపు దారికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా తాంసి రహదారి నుండి పట్టణానికి చేరుకునే వాహనాలకు ఇదే నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులు సూచించిన డైవర్షన్ను కచ్చితంగా పాటించాలని రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి సహకరించాలని తెలిపారు.

# యువతులకు సర్టిఫికెట్ లు ప్రధానం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ వారి మరియు శ్రీ శిరిడీ సాయి సేవ సొసైటీ ఆదిలాబాద్ వారి సౌజన్యంతో ఇచ్చోడలో నిర్వహించిన ఉచిత వృతి నైపుణ్య శిక్షణా కేంద్రంలో టైలరింగ్, జర్దోజి ఆరివర్క్, బేసిక్ కంప్యూటర్ కోచింగ్ పూర్తీ చేసుకున్న 40 మంది యువకులకు సర్టిఫికెట్ ల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టి యువతకు అవకాశాలు కల్పిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో మరిన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ను మర్యాదపూర్వక కలిసిన కథగాం సర్పంచ్ డాక్టర్ రాజు



సర్పంచ్ డాక్టర్ రాజును ఘనంగా సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా జనవరి10 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని ఖథగాం గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షమం లక్ష్యంగా నూతనంగా ఎన్నికైనలి ఖతాగాం గ్రామ సర్పంచ్ డాక్టర్ రాజు,ప్రజా ట్రస్టు చైర్మన్ మోహనరావు పాటిల్, ను మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది.గ్రామ సమస్యలు,అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే ప్రణాళికలపై చర్చించడం జరిగింది.

# అమ్మాయిలు చదువుతోనే ఉన్నత స్థానాలు

ఆలేరు : అమృత్ తెలంగాణ:అమ్మాయిలు చదువులో ముందంజలో ఉండడంతోనే ఉన్నత స్థానాలు అధిరోహిస్తారని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు నోముల భారతమ్మ అన్నారు. ఆలేరు ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు పట్టణ కేంద్రం లోని వి.ఆర్.జూనియర్ కళాశాల లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పోటీలకు న్యాయనిర్ణేతలుగాఉపాధ్యాయురాలు వడ్డెమాను రాణి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థిని లు ప్రత్యేక శ్రద్ధ తో ఆత్మ విశ్వాసం తో చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలి అని ప్రస్తుతం ఉన్న ఇంటర్నెట్ ను విద్యకు ఉపయోగ పడేలా వినియోగించాలని రానున్న కాలంలో మహిళలే ఎక్కువ ఉద్యోగాలు సాధించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు పుట్టల సాగర్, కార్యదర్శి కాసుల నరేష్ఉ,పాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,సభ్యులు కంతి రాజ్ కుమార్, నాని కళాశాల అధ్యాపకులు ఉప్పలి రాజు,పరుశరాములు,మానస,మధుసూధన్, కమలాకర్,సునంద,వీరచారీ, ఉప్పాచారీ, క్రిష్ణ కుమార్,రమేష్,ఇందిర,జాస్మిన్,సుబాష్ సింధు,నర్మద ముగ్గులు వేసిన విద్యార్థినులు పబ్బోజు మమత,జంగ ప్రవలిక,ఆలేటి రంజిత,కొండోజు శృతి, మీడిదొడ్డి భార్గవి,కొమ్మరాజుల దీక్షత, పర్రె ప్రణీత,శ్యామల సౌమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ కి వినతి

భువనగిరి :అమృత్ తెలంగాణ: జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను కోరారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం నాయకులు రాచకొండ కమిషనరేట్ నుండి యాదాద్రి జిల్లాకు ఎస్పీ హెూదా వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ కి సన్మానించారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య లు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి.

# విలేఖరుల సంక్షమమే ప్రధాన ఎజెండా

## టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు




జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 10: విలేఖరుల సంక్షమమే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశాల్లో చర్చించిన పలు సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. కార్యవర్గ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేసి యూనియన్ బలోపేతానికి సహకరించాలన్నారు. జిల్లాలో ప్రతి సభ్యుడికి ఐడి కార్డులు ఇవ్వడంలో కొంత వరకు జాప్యం, జరిగిందన్నారు. జిల్లాలో నూతన సభ్యత్వాలు వేగవంతంగా పూర్తి చేసిన తర్వాత ఐడి కార్డులు అందజేస్తామని వివరించారు. నూతన సభ్యత్వాలు మెట్పల్లి, రాయికల్, జగిత్యాల నుండి మాత్రమే వచ్చాయని మిగతా మండలాల నుండి కూడా అర్హత గల ప్రతి జర్నలిస్ట్ కు సభ్యత్వం ఇప్పించే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యవర్గ సభ్యులందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. నూతన కార్యవర్గం ఎన్నికై 6 నెలలు గడుస్తున్నా ఇంకా కొన్ని మండలాల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించలేకపోయామన్నారు. ఇక నుండి వారానికి

ఒక మండలంలో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

యూనియన్ లో ప్రాతినిత్యం లేని మండలాల నుండి జిల్లా కమిటీలో, అనుబంధ కమిటీల్లో తీసుకుని యూనియన్ ను మరింత పటిష్ట పరుస్తామన్నారు. కొన్ని మండలాల ప్రెస్ క్లబ్ లో సమన్వయ లోపంతో చిన్నచిన్న విబేధాలు ఉన్నాయని,జిల్లా నుండి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలోని జర్నలిస్టు కుటుంబ సభ్యులకోసం హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అందరు సహకరిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నూతన సభ్యత్వాలు త్వరగా పూర్తి చేసుకుంటే భీమా కంపెనీతో మాట్లాడి ప్రతి సభ్యునికి భీమా వర్తింపజేయనున్నట్లు చెప్పారు. అలాగే గడువు ముగిసిన మండలాల ప్రెస్ క్లబ్ లకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇతర యూనియన్ వారు మన యూనియన్ కు వస్తే వారికి సభ్యత్వం కల్పిస్తామన్నారు. అనంతరం ఎంఐఎం జిల్లా అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లియాఖత్ అలీ మొహిసిన్ టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాడానికి సహకరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకువెళ్లి సిఎం ద్వారా పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరి కృష్ణ, హైదర్ అలీ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మధు సుధన్, రాజేష్, రఘుపతి రెడ్డి, రాజిరెడ్డి, సాకేత, పవిత్ర, కాజా జమీర్ అలీ, శమ్ము గౌస్, సాజిద్, మనోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బట్టు రాజశేఖర్ కు మహిళా సంఘాల మద్దతు

హనీ ట్రాప్ లో కావాలని ఇరికించారు.

బాధితుడే తప్ప నిందితుడు కాదని మాకు పూర్తి నమ్మకం

పోలీసుల పై,చట్టంపై మాకు నమ్మకం ఉంది.పలు మహిళా సంఘాలు.




కోరుట్ల అమృత్ తెలంగాణ జనవరి 10: గత కొద్ది రోజుల క్రితం కోరుట్ల నియోజకవర్గంలో హనీ ట్రాప్ కేసు విషయంలో ఎర్దండికి చెందిన బట్టు రాజశేఖర్ ను కావాలని ఇరికించారని మహిళా సంఘాల సభ్యులు అన్నారు, శేఖర్ బాధితుడే తప్ప నిందితుడు కాదని అన్నారు శేఖర్ పై మాకు పూర్తి నమ్మకం ఉందనీ,గత 20 సంవత్సరాల నుంచి ఎక్కడ ఎలాంటి తప్పులు లేకుండా ఊరిలో మెదిలాడని మహిళల పట్ల గౌరవంతో ఉండేవాడని మహిళలకు ఎప్పుడు మద్దతుగా ఉండి వారి కొరకు పోరాటం చేసిన వ్యక్తే కానీ ఎలాంటి తప్పుడు పనులు చేసిన వ్యక్తి కాదని, ఇది కచ్చితంగా శేఖర్ ను కావాలని ఉద్దేశపూర్వకంగా ఇరికించారని మేము నమ్ముతున్నాము, మాకు పోలీసులపైన చట్టం పైన పూర్తి నమ్మకం ఉంది ,త్వరలో అన్ని విషయాలు తెలుస్తాయి అన్నారు. వ్యక్తిగతంగా గాని రాజకీయంగా గాని గ్రామ అభివృద్ధికి పాటుపడ్డాడనీ గ్రామాన్ని అభివృద్ధి పరంగా మండలంలో మంచి పేరు తీసుకురావడానికి కృషి చేసిండనీ ఎప్పుడూ ఏలాంటి తప్పుడు పనులు చేయలేడనీ అన్నారు,

ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవంకు మహిళలందరినీ ఏకం చేసి ఆటల పోటీలు పెట్టి బహుమతులు అందించి,అందరిని ఏకం చేసి మహిళల కు ధైర్యాన్ని కల్పిస్తూ, మహిళలు ముందుకు సాగాలని మహిళల అభ్యున్నతికి పాటుపడ్డాడు, కరోనా సమయంలో గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి అందరికీ ధైర్యం కల్పిస్తూ గ్రామానికి ఎంతో సేవ చేసిన వ్యక్తి, మందులు ఆహారం అందించిన వ్యక్తి, అలాగే వడ్డెర కాలనీలో కాలనీ వాసుల ఇండ్లు దహనమైనప్పుడు ముందుండి వారి ఇల్లు మళ్లీ నిలబడేదాకా వారికి అన్ని విధాలుగా అండదండగా ఉండి ఆర్థికంగా సహాయం చేసి, చేయించిన వ్యక్తి, వడ్డెర కాలనీ పిల్లలకు పాఠశాల ఊరిలో ఉండడం వల్ల చదువుకు దూరం అవుతున్న సందర్భంలో పిల్లలకు చదువు అందించాలని ఉద్దేశంతో పెద్దవారితో మాట్లాడి, ,కాలనీ విద్యార్థులకు సైకిళ్ళు ఇప్పించినటువంటి వ్యక్తి బట్టు రాజశేఖర్,తన కుటుంబానికి వచ్చే రేషన్ బియ్యం ప్రతినెల ఎవరికో ఒకరికిస్తూ సహాయం చేస్తున్నటువంటి వ్యక్తి, గ్రామంలో ఏ ఆడబిడ్డ వివాహం జరిగిన పట్టు చీర పసుపు కుంకుమలు అందించే ఆలోన చేసి పెద్దల సహాయంతో అందించిన వ్యక్తి, ఆడపడుచుల కొరకు ఇలాంటి ఆశయంతో ఉన్న వ్యక్తి తప్పు చేయడు అని మేము నమ్ముతున్నాం,గ్రామ ప్రజల కోసం గుట్ట భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పోరాటం చేసినటువంటి వ్యక్తి, ఊరు కోసం గ్రామ ప్రజల కోసం మహిళల కోసం విద్యార్థుల కోసం బీదవారి కోసం ప్రతి ఒక్కరి కోసం ముందుండి నిలబడ్డ వ్యక్తిత్వం గల శేఖర్ తప్పు చేశాడని వస్తున్న వార్తలను మేము పూర్తిగా ఖండిస్తున్నాం, ఎప్పుడు తప్పును ప్రశ్నించే వ్యక్తే తప్ప తప్పుడు పనులు చేసే వ్యక్తి కాదు,ఇది కావాలని పూర్తి రాజకీయంగాను శేఖర్ ఎదుగుతున్న క్రమాన్ని కొందరు చూడలేక ఆయనను ఉద్దేశపూర్వకంగా ఈ ట్రాప్ లో ఇరికించారు తప్ప శేఖర్ తప్పు చేయడు , పోలీసుల పైన చట్టం పైన మాకు పూర్తి నమ్మకం ఉంది ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది నిజా నిజాలు త్వరలో తెలుస్తాయి అన్నారు.కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు,

# ఇందిరానగర్ మాల సంఘం అధ్యక్షలను సన్మానించి వేంపేట్ సర్పంచ్ గోరు మంతుల ప్రవీణ్ కుమార్.




మెట్ పల్లి పట్టణ ఇందిరానగర్ మాల సంఘం అధ్యక్షలను సన్మానించిన వేంపేట్ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఇందిరానగర్ మాల సంఘం అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికై న పెద్దమనుషులను మర్యాదపూర్వకంగా కలసిశాలువాతో ఘనంగా సన్మానం చేసారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబటి సుదీర్.అమ్ముల ప్రవీణ్. పొట్ట ప్రసాద్.పొట్ట శేఖర్. శ్రీకర్. మహేందర్.విజయ్ కుమార్.సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు, ఆటలు సృజనాత్మకతకు మంచి అవకాశం

యాదగిరిగుట్ట : ముగ్గుల పోటీలు, కబడ్డీ ఆటలు సృజనాత్మకతకు మంచి అవకాశం అని కరెస్పాండెంట్ ఎస్ కె. మంజు బాబా, స్కూల్ ప్రిన్సిపల్ ప్యారి బేగం అన్నారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గోల్కొండ ప్రాథమిక పాఠశాల, సంక్రాంతి సంబరాల సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తమ సృజనాత్మకతకు ఇదొక మంచి అవకాశంగా భావించి చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లితండ్రులు ముగ్గుల పోటీలో మొదటి విజేత బి. లక్ష్మ, రెండవ విజేత బి. సంధ్య, మూడవ విజేత జి. రజిత విజేతగా నిలిచారు. కబడ్డీ పోటిల్లో ప్రణిత టీమ్, లావణ్య టీమ్ విజేతగా నిలిచాయి. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా మహిళలు తమ ప్రతిభని చాటారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ఎస్ కె. ఉస్మాన్ షరీఫ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల పేరిట భారీ మోసం చేసిన ముఠా గుట్టురట్టు

తప్పించుకొని తిరుగుతూ ఈరోజు పట్టుబడ్డ ప్రధాన నిందితుడు.

ఐదుగురిపై ఆదిలాబాద్ వన్ టౌన్ లో కేసు, ముగ్గురి అరెస్ట్.

అనంత్ ఈ సొల్యూషన్, విద్యాదాన్ ఎన్జీవో ఆర్గనైజేషన్ పేరుతో నకిలీ జాబ్ మోసం.

కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ నిధులు కాజేయాలని, నకిలీ ఉద్యోగాలను ఇప్పించి మోసం చేసిన ముఠా.

ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్,ఖమ్మం జిల్లాలో వందల మంది సంఖ్యలో బాధితులు

నిందితుల మొబైల్ ఫోన్లు, నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ స్వాధీనం.

ప్రధాన నిందితులకు సహకరించిన ఏజెంట్ల పై ఇదివరకే

జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు, అరెస్టులు, రిమాండ్.

పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నిందితులు

A1) జట్టబోయిన మధు కిరణ్ (45) S/o కుమారస్వామి, వృత్తి: బిజినెస్/ సీఈవో ఆఫ్ అనంత ఈ సొల్యూషన్ మరియు విద్యాథన్ ఆర్గనైజేషన్ సభ్యుడు, నివాసం గీరమాజిపేట వరంగల్ ప్రస్తుతం మేడిపల్లి హైదరాబాద్

A2) మాదాసి సుధాకర్ (48) S/O వెంకటయ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: వెంకటాపూరి గ్రామం, జఫెర్ గాడ్ మండలం హనుమకొండ జిల్లా ప్రస్తుతం బోడుప్పల్, హైదరాబాద్

A3) నమ్మని సతీష్ (42) S/o మల్లేశం, వృత్తి: వ్యాపారం, r/o కళ్యాణ్ నగర్ గోదావరిఖని.

A4) సుజాత ఠాకూర్, హైదరాబాద్,(పరారీ)

A5) లావణ్య, ఆల్వాల్, హైదరాబాద్.(పరారీ)



A1 జట్టబోయిన మధు కిరణ్



మదాసు సుధాకర్



నిమ్మని సతీష్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన భారీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జెట్టబోయిన మధు కిరణ్ (45) , తండ్రి కుమారస్వామి, వృత్తి: బిజినెస్ / జజూ -- అనంత ఈ సొల్యూషన్, నివాసం: గీరమాజిపేట, వరంగల్ (ప్రస్తుతం మేడిపల్లి, హైదరాబాద్) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడు 2013లో "అనంత ఈ సొల్యూషను పేరిట కంపెనీని స్థాపించి, ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామని చెప్పేవాడని, అనంతరం 2023లో సుజాత ఠాకూర్, నామిని సతీష్, లావణ్యలతో కలిసి "విద్యాధాన్ ఆర్గనైజర్స్ అనే సొసైటీని రిజిస్టర్ చేసి, కేంద్ర ప్రభుత్వ విద్యాంజలి 2.0 స్కీమ్ డబ్బులు దుర్వినియోగం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సి ఎస్ ఆర్ నిధులను కాజేయాలనే దురుద్దేశంతో, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని అబద్ధాలు చెప్పి నిరుద్యోగులను నమ్మబలికి, నకిలీ ఉద్యోగాలను వివిధ ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో వచ్చేలా చేసినట్లు విచారణలో తేలింది.

అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ఉమ్మడి వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల్లో ఏజెంట్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ1,00,000/- నుండి రూ. 2,50,000/- వరకు వసూలు చేసి, నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. మొత్తం వందల సంఖ్యలో నిరుద్యోగులను మోసం చేసినట్లు నిందితుడు తెలియజేశాడు.

ఈ ముఠా రాష్ట్రవ్యాప్తంగా 240 దాదాపు మంది అభ్యర్థులను మోసం చేయడం జరిగిందని తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్లతో ఉద్యోగాలు కల్పించి వారికి మూడు నెలలు వేతనం అందించిన తర్వాత వేతనం అందకపోయేసరికి బాధితులు వివిధ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వీరికి సహకరించిన ఏజెంట్లుగా ఉన్నటువంటి రాహుల్, కోవా విటల్ (బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్) వరలక్ష్మ లపై ఇదివరకే పల్స్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

నిందితులను తదుపరి పోలీస్ కస్టడీలోకి తీసుకొని ఇంకా ఎవరి పాత్ర ఉన్నదని అంశంపై విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఎస్పీ విజ్ఞప్తి

ప్రజలు ఉద్యోగాల పేరుతో మోసం చేసే మూట సభ్యులను, డబ్బులు అడిగే ముఠాలను నమ్మవద్దని, అప్రమత్తతో వ్యవహరించాలని, డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలు రావని కష్టపడి పరీక్షల ద్వారా ఉద్యోగాలను సాధించాలి తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేసే వారిపై, నకిలీ ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలతో వ్యవహరిస్తుందని తెలిపారు.

నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ మరియు ఐటీ కోర్ ఆర్ఎస్ఐ బి గోపికృష్ణ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ పాత్రిక సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్సైలు గోపికృష్ణ, నాగనాథ్, అశోక్ సిబ్బంది త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.



గంగ జాతరలో పాల్గొన్న మాజీ తాసిల్దార్ బత్తుల విశ్వంభర్



అమ్మ సావిత్రి బాయితో రిటైర్డ్ తాసిల్దార్ బత్తుల విశ్వంభర్

# గోదూరు నాలుగవ అంగన్వాడి సెంటర్ లో ఆరోగ్యలక్ష్మ కమిటీ సమావేశం





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జనవరి 10: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, గోధుర్ నాలుగవ అంగన్వాడి సెంటర్ లో ఈరోజు ఆరోగ్యలక్ష్మ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ బండి రాజేష్ అధ్యక్షత వహించారు, కార్యక్రమంలో తల్లులకు గర్భవతులకు బాలింతలకు తగు సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలని బాలామృతము కోడిగుడ్లు, ఆకు కూరలు కూరగాయలు బలవర్ధకమైన ఆహారం ఇలాంటి పోషక ఆహారము గర్భవతులకు బాలింతలకు పిల్లలకు, ప్రభుత్వం అందిస్తుంది , దాన్ని సక్రమంగావినియోగించుకొని సద్వినియోగం చేసుకొని తల్లి పిల్ల అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మణ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే సరుకులు నాణ్యమైనవి బాలామృతము అమృతం లాగా పనిచేస్తుందని అందరూ దానిని వృధా చేయరాదని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఈశ్వరి ఆశా కార్యకర్త విజయ,ఆయమ్మ ,తల్లులు బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు

గోదూరు రెండవ అంగన్వాడి కేంద్రంలో సామాజిక శ్రీమంతం

గోధూర్ రెండవ అంగన్వాడి కేంద్రంలోఐదు నెలల గర్భిణీకి శ్రీమంతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ఉపసర్పంచ్ ఓంకారీ లక్ష్మణ్ అంగన్వాడి కార్యకర్త భాగ్యవతి, డాక్టర్ సౌమ్య, ఏఎన్ఎం పద్మ తల్లులు గర్భవతులు బాలింతలు ఆయా పాల్గొన్నారు

# నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్. పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి






జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి10: జిల్లా కేంద్రంలోని ఉమ శంకర్ గార్డెన్ లో నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో కళాశాల నిర్వహిస్తున్న భాస్కర్ అభినందించారు తాను కాకుండా తనతో పాటు నలుగురికి ఉపాధి కలిపిస్తున్న వ్యక్తి భాస్కర్ అని అన్నారు జగిత్యాల ఒక ఎడ్యుకేషన్ హబ్ అని అన్నారు ఆరు పర్యాయాల రాజకీయ జీవితంలో విద్యకు ప్రాధన్యత ఇచ్చాను అని అన్నారు జగిత్యాల పట్టణంలో స్వంత భవనాలలో ప్రభుత్వ పాఠశాలలు కాలశాలలు సమకూర్చాను అని అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో జేఎంటీయూ కళాశాల వ్యవసాయ కళాశాల ఐటీఐ కలశాల ఎక్కడ లేని విదంగా జగిత్యాలలో మనం తీసుకువచ్చాం అని అన్నారు నేతాజీ కళాశాల భవిష్యత్తులో డైమండ్ జూబ్లీ గోల్డెన్ జూబ్లీ కూడా చేసుకునే విదంగా ముందుకు వెళ్లాలి అని అన్నారు

# బాధలో ఓదార్పు .......

## మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని పరామర్శించిన స్వప్న హాస్పిటల్ అధినేత డాక్టర్ నాలం శశికాంత్

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 10 అమృత్ తెలంగాణ : ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కూతురు ఆకస్మికంగా మృతి చెందడం పట్ల స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత నాలం శశికాంత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన తన తండ్రి నాలం సాయన్న,తో కలిసి విఠల్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్తె మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారితో పాటు అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, , లోలం మురళి, కనకపురం అనిల్, తదితరులు పాల్గొన్నారు .



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసి పరామర్శించిన స్వప్న హాస్పిటల్ స్థాపకులు డాక్టర్ నాలం శశికాంత్

# మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరాలి బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 10: ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరేయాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోబోతున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారుగా 49 శాతానికి పైగా బీజేపీ ఓటు బ్యాంకు పెరగడం శుభ పరిణామం అన్నారు. గతంలో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. వార్డుల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించుకోవడానికి సాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించనుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి





సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మ, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుడుకల రఘు, అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

# జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..

సెకండ్ మూవీగా ఫీ వేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధఢక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బాలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో



గుర్తింపు తీసుకురాలేదు. అయితే తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.

# డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్


ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళు న్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది.



దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com